
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 23 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5



# డీసీసీ కొత్త సారథులకు మంత్రి పొంగులేటి అభినందన...!



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీసీసీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కొత్త అధ్యక్షులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు శనివారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్నను, ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతి సత్యనారాయణను ఏఐసీసీ ప్రకటించింది. అలాగే ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడిగా దీపక్ చౌదరి నియమితులయ్యారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ఈ కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషించాలని మంత్రి పొంగులేటి సూచించారు. పార్టీ కార్యకర్తలను సమన్వయ పరచుకుని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత వేగంగా తీసుకువెళ్లడంపై దృష్టిసారించాలన్నారు.



## అంతర్జాతీయ ప్రమాణాలతో...

# యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం

- విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు
- కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ
- మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట కార్యాచరణ
- వైరాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి, 33/11 కెవి సబ్ స్టేషన్ల, రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**వైరా, నవంబర్ 22, ప్రజాజ్యోతి:** అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో

మిగతా 2 లో...

# రహదారులతోనే అభివృద్ధి...

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- శివాయిగూడెం నుంచి మంచుకొండ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాధపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారే మాదిరి ఇందిరమ్మ చీరలు

మిగతా 2 లో...

# చిన్న వయసులో పెద్ద మనసు చాటుకున్న కాశీబోయిన విశిష్ట

**మధిర, ప్రజాజ్యోతి :** మధిర మండలం తొర్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి కాశీబోయిన విశిష్ట అంగన్వాడీ స్కూల్ అభివృద్ధి కోసం తన తల్లితండ్రులను మెప్పించి నాలుగు వేల రూపాయల విరాళం అందించడం స్థానికంగా విశేషంగా మారింది. చిన్న వయసులోనే సేవాభావాన్ని చాటుకున్న విశిష్ట ఈ విరాళాన్ని ప్రత్యేకంగా అంగన్వాడీ అభివృద్ధి పనుల కోసం ఇవ్వాలని కోరడం అందరినీ ఆకట్టుకుంది. అంగన్వాడీ స్కూల్ లో చిన్నారులకు కావలసిన సదుపాయాలను గమనించిన కాశీబోయిన విశిష్ట, చిన్నారుల చదువు వాతావరణం మెరుగుపడాలని తన తల్లిదండ్రులకు తెలియజేసింది. పాప మంచిమాట విని తల్లిదండ్రులు వెంటనే నాలుగు వేల రూపాయలు అందజేయగా, అంగన్వాడీ సిబ్బంది ఈ సాయాన్ని స్వీకరించి, పిల్లల కోసం అవసరమైన వినియోగాలపై ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. గురువులు, గ్రామస్థులు చిన్నారి విశిష్ట సేవా స్ఫూర్తిని అభినందిస్తూ, ఇలాంటి చిన్నారులు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తొర్లపాడు గ్రామంలో ఒక చిన్నారి ఇలా ముందడుగు వేయడం ఇతర పిల్లలకు, తల్లిదండ్రులకు, సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తోంది.



## రహదారులతోనే అభివృద్ధి...



(మొదటి పేజీ తరువాయి...)

పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీని సన్మానించిన పోలిరెడ్డి వెంకటేశ్వరరావు (పీవీ)

- నూతన కమిటీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతిష్టను పెంచాలి..
- పీవీకి కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ ప్రతినిధులు..





**తల్లాడ, నవంబర్ 22 (ప్రజాజ్యోతి న్యూస్):** ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీని ఇటీవల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఖమ్మంజిల్లాకు చెందిన ప్రముఖ మిర్చి వ్యాపారి పోలిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఖమ్మంలో సన్మాన సభ నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు, ప్రధాన కార్యదర్శి జీవై నరేష్, కోశాధికారి తల్లాడ రమేష్‌లను సన్మానించారు. మిర్చి శాఖ అధ్యక్షులుగా మెంతుల శ్రీశైలం (ఎంఎస్), కార్యదర్శిగా ఎడ్లపల్లి సతీష్ (వైఎస్) శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. వారితోపాటు కోల్డ్ స్టోరేజ్ శాఖ అధ్యక్షులుగా గీతా వెంకన్న, మిర్చిశాఖ ఈసీ మెంబర్లు పర్వతనేని నరేందర్, ఉపేందర్, సెంట్రల్ ఈసీ మెంబర్ రాయపూడి రవికుమార్, దిగుమతి శాఖ ఈసీ మెంబర్ సారిక పాపారావును సన్మానించారు. అనంతరం పివి మాట్లాడుతూ నూతన కమిటీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతిష్టను పెంపొందించే విధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యక్రమం నిర్వాహకులు పోలిరెడ్డి వెంకటేశ్వరావును వారు ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగలి నాగరాజు, పాయల నాగేశ్వరరావు, ముత్యం ఉప్పలరావు, కేవీ చారి, బాలు వీరా రావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, రంగా జనార్ధన్, ముళ్ళపాటి సీతారాములు, పెరుగొండ రామారావు, గణేష్, పుల్లారావు, తోట వెంకటేశ్వరరావు, రాజేష్, రాము, బండారు శ్రీను, పాషా, పట్టణ ప్రముఖులు, వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి...)

పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలు కట్టుకునే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. వైరాలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని అన్నారు. గురుకులం నిర్మాణ పనులకు అనుసంధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. సీతారామ కాలువల నుంచి వైరా ప్రాజెక్టుకు నీరు తరలించేందుకు రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించామని, వైరా ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేశారని, 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మిస్తున్నామని అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి, 1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## త్రివేణి లో ఘనంగా 77వ రైజింగ్ ఎన్ సీ సీ డే




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** శనివారం త్రివేణి పాఠశాలలో ఎన్ సీ సీ 77వ రైసింగ్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా 11 (టి) బిఎన్. ఎన్ సీ సీ ఆఫీసర్స్, కమాండింగ్ ఆఫీసర్ కర్నాల్ ఎస్ కె భద్ర అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ జాతీయ కేడెట్ కార్ప్స (ఎన్ సీ సీ) రైజింగ్ డే ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటారు. ఇది ఎన్ సి సి శనివారం సంస్థ స్థాపనను సూచిస్తుంది. శనివారం, క్యాడెట్లు క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తి విలువలను పెంపొందించే తమ నిబద్ధతను పునరుద్ఘాటించుకుంటారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఎన్ సీ సీ ఏర్పడినందున దీనిని జరుపుకుంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ సీ సీ సీనియర్ స్టూడెంట్స్ కు ర్యాంక్ చేరమనీ నిర్వహించడం జరిగింది. తదనంతరం విద్యార్థిని విద్యార్థులు పాటలు, డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమానికి త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్, ఎన్ సీ సీ థర్డ్ ఆఫీసర్ ఏఎన్ఓ శ్యామ్ సింగ్ పాల్గొన్నారు.

## క్యారెట్లు ఆరోగ్యానికి మంచివేనా...

### ఈ 6 సమస్యలుంటే దూరం పెట్టండి!

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :**

క్యారెట్లను కొన్న సమస్యలు ఉన్నవారు తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మలబద్ధకం, మధుమేహం, పాలిచ్చే తల్లులు, నిద్రలేమి, అలర్జీలు, కెరోటినీమియా వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వాటిని మితంగా తినాలని లేదా వైద్యుడిని సంప్రదించిన తర్వాతే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అధికంగా క్యారెట్లు తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, తల్లి పాల రుచి మారడం, నిద్రకు భంగం కలగడం, చర్మం పసుపు రంగులోకి మారడం వంటి సమస్యలు తలెత్తవచ్చు.



# సామినేని హంతకులను వెంటనే అరెస్టు చేయాలి...

- ఈ నెల 25 న కలెక్టరేట్ వద్ద నిరసన...
- సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...




**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి:** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో అక్టోబర్ 31 వ తేదీన హత్యకు గురైన సీపీఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావును హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పోలీసులను డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల విస్తృతస్థాయి సమావేశం తోట పెద్దవెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ... సామినేని రామారావు హత్య జరిగి 23 రోజులవుతున్న నిందితులను అరెస్టు చేయకపోవడం హేయమైన చర్య అన్నారు. హత్య కేసులో ఎటువంటి పురోగతి లేకుండా వ్యవహరిస్తూ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే మాదిరిగా పోలీసులు కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రామారావు హత్య కేసులో కాంగ్రెస్ నాయకులను తప్పించేందుకు కాలయాపన చేస్తున్నారన్నారు. రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేసిన నిందితులపై ఎటువంటి విచారణ జరగకపోవడం భాదకరమన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి హత్య కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.సామినేని రామారావు హత్యను నిరసిస్తూ ఈ నెల 25న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మండల ప్రజలను కోరారు.హత్యలతో కమ్యూనిస్టులను అడ్డుకోవాలని చూస్తే అంతే వేగంతో ముందుకు వస్తామని హెచ్చరించారు.కమ్యూనిస్టు నాయకులను హత్య చేసి తమ పబ్బం గడుపుకునేందుకు అధికార పార్టీ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సామినేని రామారావు హత్యను నిరసిస్తూ లౌకిక శక్తులు,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు,నాయకులు యామిని ఉపేందర్, నాగేశ్వరరావు,రామయ్య, కరుణాకర్,అర్వపల్లి శ్రీను,వైకుంఠం,వై.ప్రసాదరావు, పొన్నం వెంకటరమణ, నరేష్, గురవయ్య, చావా నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు, నారాయణరావు, లాల్ బాబు, మురళి, కృష్ణారెడ్డి,నాగయ్య, భాస్కర్, ఆంటోనీ, శ్రీనివాసరావు, వరకుమార్ పల్లె శ్రీనివాసరావు, రాంబాబు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులను రద్దు చేయాలని జీవో ప్రతులు దగ్ధం..



**తల్లాడ, నవంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో హడావుడిగా పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాల సవరణ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తల్లాడ మండలం నరసరావుపేట గ్రామం దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ జీవో కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగాటి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియామాట్లాడుతూ దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం త్యాగాలు ఆందోళనలో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూలుకోవటం దుర్మార్గమైన చర్యని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు ఆలకుంట శ్రీను, చిన్న ప్రభాకర్, బలరాం, సుధాకర్, గురువులు అజయ్ నాగరాజు రామకృష్ణ, రాఘవ పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంక్ సంఘ ఉద్యోగుల ట్రాన్స్ఫర్ పాలసీ విడుదల

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రాథమిక వ్యవయసాయ సహకార సంఘములు గ్రామీణ రుణాలకు,వ్యవసాయ ఉత్పాదక సేవలను అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి.సంఘ ఉద్యోగులకు ఏకరీతి హెచ్.ఆర్ విధానము, సేవ నిబంధనలు లేనందున రాష్ట్ర అవసరములకు అనుగుణముగా తగిన మార్పులతో ప్రభుత్వం అన్ని అంశముల పై పరిశీలించిన పిదప యూనిఫామ్ హెచ్.ఆర్ పాలసీని ది.17.12.2022న జీ.ఓ.ఎమ్ఎస్.నెం.44 ద్వారా తెలంగాణ రాష్ట్రములోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల కోసం ప్రవేశ పెట్టినది.ఖమ్మం డిసిసి బ్యాంకు పరిధిలో వంద సంఘాలు కలవు అట్టి సంఘములు, డిసిసి బ్యాంకు ఖమ్మం జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.44 ను అమలుపరచుటకు గాను ఎమ్.ఓ.యు చేసుకొనుట జరిగినది. ఎస్.ఎల్.ఇ.సి కమిటీ సంఘ ఉద్యోగుల ట్రాన్స్ఫర్ పాలసీ నియమనిబంధలను శనివారం విడుదల చేయగా అట్టి ట్రాన్స్ఫర్ పాలసీకి లోబడి ది.26.08.2025న ఖమ్మం డి.ఎల్.ఇ.సి కమిటీ అర్హత వున్న సంఘ కార్యదర్శులకు బదిలీ చేసియున్నారు. కాని కొంత మంది సంఘ కార్యదర్శులు అనారోగ్య, వ్యక్తిగత కారణముల వలన తెలంగాణ హైకోర్టు ని ఆశ్రయించినారని తెలిసి బ్యాంకు చైర్మన్ పిలిపించి వారికి వున్నటువంటి సమస్యలను పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటామని సందేవాలను నివృత్తి చేసి హామీ ఇచ్చినందున హైకోర్టు నుండి సంఘ కార్యదర్శులు కేసును విత్ డ్రా చేసుకొని,అందరూ బదిలీ కాబడినటువంటి సంఘము నందు జాయిన్ ఆగుట జరిగినది.ఈ సందర్భముగా డి.ఎల్.ఇ.సి కమిటీకి గౌరవమిస్తూ బదిలీ పై వెళ్ళిన సంఘ కార్యదర్శులకి, సదరు సంఘ అధ్యక్షులకు డిసిసి బ్యాంకు,ఖమ్మం చైర్మన్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఇట్టి విషయమై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రి వర్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పోట్రు పుష్పవతి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు నవంబర్ 22 ప్రజా జ్యోతి** కల్లూరు మండల యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు పుష్పవతి శనివారం ఉదయం అనారోగ్యంతో పరమపదించారు. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పుష్పవతి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలేపు రామారావు, మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్,కాటమనేని వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ లు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన వసుంధర యాదవ్ ఐపీఎస్



**సత్తుపల్లి, నవంబర్22 (ప్రజాజ్యోతి):** కల్లూరు ఎసిపి గా వసుంధర యాదవ్ పౌరేభి ఐపీఎస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏసీబీ అనిశెట్టి రఘు ట్రాన్స్ఫర్ విషయంపై స్పష్టత లేకపోవడంతో, ఆమెను కల్లూరు ఏసిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్, శాంతి భద్రతలు, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీస్ నేచర్,క్రైమ్ రేటు తగ్గించే విధంగా కృషి చేస్తానని అన్నారు. పోలీస్ సిబ్బంది ఆమెను సాదరంగా ఆహ్వానించి, స్వాగతించారు.

## కళాకారుల పెద్దన్నగా నాగబత్తిని రవి




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఖమ్మం కళా రంగంలో లెజెండ్ గా కళాకారుల పెద్దన్నగా ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి మాట్లాడుతూ ఈ ప్రయాణంలో చూస్తుండగానే వంద నెలలు నిర్వహించామా అనే ఆశ్చర్యం సంతోషం వెలిబుచ్చారు మహా తల్లికి కీర్తిశేషులు నాగబత్తిని మాలతి పేరుతో కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా మాలతి జీవిత సాఫల్యం పురస్కార ప్రధాన ఉత్సవం ఉంటుందని ఈ పురస్కారాన్ని ప్రముఖ కళాకారులు డివిఎస్ నారాయణ బీరెల్లి సత్యం లకు అందజేస్తున్నట్లు తెలిపారు.నెల నెలా వెన్నెల గీతాన్ని రచించిన ప్రముఖ కవి కంచర్ల శ్రీనివాస్ కు అభినందన సత్కారం కూడా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అనుదీప్ దురిశెట్టి హాజరవుతారని అన్నారు గతంలో ప్రదర్శించిన అద్భుతమైన నాటిక చీకటి పువ్వు చైతన్య కళాభారతి కరీంనగర్ వారి నాటికి ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## ఐ జే యు జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిగా ధర్నాసి బాలరాజు



**కల్లూరు, నవంబర్ 22, ప్రజాజ్యోతి :** ఖమ్మం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) కార్యాలయం లో శనివారం జరిగిన ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశంలో కల్లూరు మండలం ఆంధ్రప్రభ ప్రముఖ దినపత్రిక పాత్రికేయులు ధర్నాసి బాలరాజు ను ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, మరియు జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించారు.ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, కే రామనారాయణ, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు లు పూల మొక్కలతో బాలరాజును అభినందించారు. బాలరాజు మాట్లాడుతూ జిల్లా సహాయ కార్యదర్శిగా మరియు జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ సభ్యునిగా నాపై ఉంచిన బాధ్యతలకు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. టి యు డబ్ల్యూ జే కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కే. రామనారాయణ, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మైసా. పాపారావుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు కుటుంబాల పరామర్శలో పాల్గొన్న మట్టా దయానంద్



**కల్లూరు నవంబర్ 22 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం పేరువంచ గ్రామంలో శనివారం కాంగ్రెస్ రాష్ట్రసీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా పేరువంచ గ్రామలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసర సత్యనారాయణరెడ్డి ని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి ధైర్యం చెప్పడం జరిగింది.అనంతరం అదే గ్రామానికి చెందిన అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ నాయకులు కోనూరు పుల్లయ్య ను పరామర్శించడం జరిగింది. మరియు ఉబ్బన సందీప్, తనయుడు తేజస్విన్ ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకునీ పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, కేసర మోహన్ రెడ్డి, పరిమి భరత్, పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడ సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి..



**తల్లాడ, నవంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి పోటీ చేయ నున్నారు. తల్లాడ జనరల్ స్థానానికి కేటాయించడంతో ఆయన తల్లాడ సర్పంచ్ సీటుపై పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. గతంలో వార్డు సభ్యులుగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులుగా, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులుగా, నీలాద్రి దేవాలయ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తు న్నారు. తల్లాడ పంచాయతీలో అందరికీ సుపరిచితుడుగా, సౌమ్యుడుగా పేరు గాంచిన ఆయన ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటు న్నాడు. పంచాయతీ పరిధిలో అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు తత్స సంబం ధాలు ఉండటంతో పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ గెలుపు కోసం తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపు తీసుకొచ్చా డు. ఆనాడు భారీగా ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలు తరలించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అనుచరుడుగా పని చేశా రు. ఆయనపై ఉన్న నమ్మకాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు కూడా గుర్తించి నీలాద్రి ఆలయ డైరెక్టర్ పదవిని అప్పగించారు. తల్లాడ పంచాయతీలో మంచి పేరు, ప్రఖ్యాతలు కలిగిన నాగిరెడ్డి సర్పంచిగా పోటీ చేస్తే ఎలా ఉంటుందో మరికొద్ది రోజుల్లో మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## త్రివేణిలో ఘనంగా ఫైర్ ఫ్రీ కుకింగ్ (సలాడ్ మేకింగ్) పోటీలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక త్రివేణి పాఠశాలలో ఫైర్ ఫ్రీ కుకింగ్ మేకింగ్ (మంట లేకుండా వంట చేయడం ) కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లులు చాలా ఉత్సా హంగా పాల్గొన్నారు తమ పిల్లల ఆరోగ్యం కోసం ప్రతిరోజు పిల్లలకి ఇస్తున్నటు వంటి సలాడ్స్ చల్లని ఆహార పదార్థాలు గురించి వాటిని ఎలా తయారు చేయాలో వివరించడం జరిగింది.దీనిలో భాగంగా వారు రకరకాల సలాడ్స్ తయారు చేయడం జరిగింది. మొలకల సలాడ్ బేబీ సలాడ్ వెజిటబుల్ సలాడ్ కొబ్బరి లడ్డూలు ఖర్జూర లడ్డూలు, కొబ్బరి బర్ఫీ మొక్కజొన్నల సాల్స నిమ్మ కాయ అన్నం జ్యూస్ వంటివి ఎంతో రుచికరంగా తయారు చేయడం జరి గింది.ఇంటిలో చేసే ఇలాంటి సలాడ్స్ వల్ల పిల్లలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యకరంగా ఉంటారు నిప్పు లేకుండా వంట చేయడం ద్వారా సలాడ్ తయారీలో పోషక విలువలు అలాగే ఉంటాయి మరియు దీనికి సమయం కూడా తక్కువ పడుతుంది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఎన్ సీ సీ కమాండింగ్ ఆఫీసర్ ఎస్ కె భద్ర అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నవీన్ యాదవ్ వ్యవ హరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సి పల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ పాల్గొన్నారు.

### ఖమ్మం నగరంలో పచ్చదన వికాసం కోసం

# మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక చర్యలు






**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** స్థానిక పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న ఖమ్మం నగర పాలక సంస్థ, నగరంలో ఉన్న పార్కులు మరియు రహదారి మధ్యనున్న డివైడ ర్లలో నాటిన మొక్కల సంరక్షణ, పెరు గుదల కోసం సమగ్ర కార్యాచరణను ప్రారంభించింది. నగర ప్రజలకు ఆరో గ్యవంతమైన, శుభ్రమైన మరియు పచ్చదనంతో నిండిన వాతావరణాన్ని అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.నగరంలోని వివిధ పార్కులు, ప్రధాన రహదారులు,డివైడ ర్లలో మొక్కలకు అవసరమైన పోష కాలు కొరత లేకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో గోబర్ మిక్స్, కంపోస్టును నీటిలో కలిపి మొక్కల వద్దకు అందించే చర్యలను చేపట్టారు. ఇది మట్టిలో పోషక విలు వను పెంచడమే కాకుండా మొక్కల వేగవంతమైన,ఆరోగ్యకరమైన పెరుగు దలకు దోహదపడుతుంది. సహజ ఎరువుల వినియోగం పర్యావరణానికి అనుకూలమై ఉండటంతో పాటు, మట్టి ఉర్వరతను కూడా మెరుగుపరు స్తుందని అధికారులు పేర్కొన్నారు. మొక్కల పాదాల వద్ద నీరు సరఫరా, గడ్డి తీయడం,సహజ ఎరువులు పిచి కారీ,అవసరమైన చోట్ల మార్పులు, మరమ్మతులు వంటి కార్యకలాపాలను కూడా నియమితంగా నిర్వహిస్తు న్నారు.ప్రతి పార్కుకు,ప్రతి డివైడర్ కు ప్రత్యేక సిబ్బందిని నియమించి పర్యవే క్షణను బలపరిచారు. మొక్కలు ఎండి పోకుండా,ముందస్తు చర్యలు తీసు కుంటున్నారు.నగరాన్ని పచ్చదనంతో నింపేందుకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు మరింత వేగవంతం చేయబడుతు న్నాయి.భవిష్యత్ తరాల కోసం హరిత వాతావరణం సృష్టించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు తెలి పారు. ఖమ్మం నగరాన్ని హరిత నగ రంగా అభివృద్ధి చేయాలన్న దృష్టితో మున్సిపల్ కార్పొరేషన్ కృషి కొనసా గుతోంది. పర్యావరణ పరిరక్షణ, హరిత విస్తరణ, సహజ వనరుల అభి వృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా చేప ట్టిన ఈ ప్రయత్నాలకు ప్రజలు కూడా సహకరించాలని నగర పాలక సంస్థ కోరుతోంది. పార్కుల సంరక్షణ, మొక్కల పరిరక్షణలో ప్రజల భాగ స్వామ్యం మరింత ప్రోత్సహించబడు తుంది.

## ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

♦ కొక్కిరేణి గ్రామస్తులతో తిరుమలయాపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్



**తిరుమలాయపాలెం, నవంబర్ 22, ప్రజా జ్యోతి :** రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు చేపడుతున్నామని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. శనివారం తిరుమలా యపాలెం మండలం కొక్కిరేణి గ్రామాన్ని పోలీసులు సందర్శించారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాల్సిన అవసరం వున్న నేపథ్యంలో గ్రామాల్లో పర్యటించి ఇరువర్గాలకు కౌన్సి లింగ్ ఇచ్చి, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెంచి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గెలుపే ధ్యేయంగా ఇరువర్గాలు ఎన్నికల సమ యంలో గొడవలు, ఘర్షణల ఆధారంగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా గ్రామాలపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో ప్రశాంత వాతావరణానికి భంగం కలుగకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**తిరుమలాయపాలెం, నవంబర్ 22, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండ లానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎం ఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వ హించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 49మంది లబ్ధిదారులకు రూ.19.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమ స్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వన వాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, జడల నగేష్ గౌడ్, సైపుద్దీన్ , విక్రమ్ రెడ్డి, ముక్కపాటి నాగే శ్వరరావు, సిరిగద్దె ఉపేందర్, చీమ్లా నాయక్, తవడబోయిన కృష్ణ, సురేష్, రంగాపురం వీరన్న గౌడ్, లక్ష్మయ్య జడల, రమేష్, గణేష్, వెంకట్ రెడ్డి, వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్లను చాకచక్యంగా పట్టుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి

- మల్లారం క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు ఉంచిన తనిఖీలో పట్టుబడి నిందితులు
- పరారీలో మరో ముగ్గురు కేసు విచారణ వేగవంతం చేసిన అధికారులు




**మధిర, ప్రజాజ్యోతి** మధిర రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో నిషేధిత ఎండు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. శుక్రవారం సాయంత్రం మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి సిబ్బందితో కలిసి మల్లారం క్రాస్‌రోడ్డు, సిరిపురం గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన బయటపడింది. సుమారు సాయంత్రం 4.30 గంటల సమయంలో కలకోట గ్రామం వైపు నుండి స్కూటీపై వస్తున్న ముగ్గురు యువకులను ఆపి తనిఖీ చేయగా, టీఎస్ 07 హెచ్ 0914 నెంబర్ గల ఆక్టివా స్కూటీ డిక్కీలో నిషేధిత డ్రగ్ అయిన ఎండు గంజాయి 1.085 కిలోలు దాచిపెట్టినట్లు గుర్తించారు. అరెస్టు చేసిన నిందితులు: యంగల కార్తీక్ (22), కూలీ, కలకోట తోటపల్లి రాహుల్ (19), ప్రైవేట్ ఉద్యోగం, కలకోట తోటపల్లి చరణ్ శేఖర్ అలియాస్ ఠాగూర్ (24), కూలీ, కలకోట అధికారుల సమక్షంలో విచారణ జరపగా, గత కొంతకాలంగా గంజాయి సేవించే అలవాటు ఉందని, ఒడిశాకు చెందిన వ్యక్తి వద్ద



నుండి కిలోకు రూ.3,000 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు ముద్దాయిలు ఒప్పుకున్నారు. కొనుగోలు చేసిన గంజాయిలో కొంత తమ స్నేహితులతో కలిసి సేవించేందుకు, మిగతా భాగాన్ని అమ్మి వచ్చిన డబ్బును మద్యం తాగడానికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి ఎండు గంజాయి 1.085 కిలోలు, ఒక స్కూటీ, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేశారు. ఈ ఘటనపై ఎన్‌డిపిఎస్ చట్టం 1985 ప్రకారం సెక్షన్ 8(సి), 20(బి)(2)(బి), 27(బి) ప్రకారం క్రైం నెంబర్ 170/2025గా కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు పంపించినట్లు ఎస్సై లక్ష్మీ భార్గవి వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మధు, మాట్లాడుతూ గంజాయి స్మగ్లింగ్ చేసిన గంజాయి సేవించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ తీరుపతి రావు, జి. గోపాల్ రావు, నాగరాజు, హోంగార్డు రవి, సర్కిల్ స్టాఫ్ శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో సత్తా చాటిన మధిర మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు





**మధిర ప్రజా జ్యోతి** ఇటీవల మధిర పట్టణంలోని తేళ్ల వసంతయ్య మెమోరియల్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మధిర మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ బహుమతులను గెలుచుకొని మైనారిటీ గురుకుల పాఠశాల సత్తా చాటారని ప్రిన్సిపాల్ షేక్ షమీమ్ తెలియజేశారు ఎం. ప్రణయ్, ఎం. దీక్షిత్ కుమార్ షేక్ నాగుల్ మీరా మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికవడం చాలా సంతోషకరమని ఆమె అన్నారు విద్యార్థులను తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస రావు మరియు పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు బి కిరణ్ కనకపుడి రాము నందిగా మోహన్ రావు బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్ విద్యార్థులను సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ గురుకుల కళాశాల ఇంచార్జ్ ఎల్ .రవి కుమార్ ,కళాశాల కో ఆర్డినేటర్ Md. అజార్ గారు పాఠశాల కో ఆర్డినేటర్ జీ. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హల్దీ వేడుకల్లో పాల్గొన్న ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు

**మధిర ప్రజాజ్యోతి :** జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి& లక్ష్మీ తులసి గార్ల ఏకైక కుమార్తె రమ్యక్రిష్ణ రెడ్డి గారి హల్దీ వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, టీపీసీసీ నాయకులు శీలం ప్రతాప్ రెడ్డి,మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆయులూరి వెంకటేశ్వర రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామక్రిష్ణ, మండల సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, యరమల పూర్ణ చంద్రారెడ్డి, దండెం సత్యనారాయణ రెడ్డి, మూల్పూరి శ్రీనివాసరావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తలపురెడ్డి నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## గురుకుల జాయింట్ సెక్రటరీ కె.శారద ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర నియోజకవర్గం పరిధిలో గల సోషల్ వెల్ఫేర్ గురుకులాలు, మైనార్టీ గురుకులాలు మరియు మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలను తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కోటా లోకేష్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు సందర్శించారు విద్యార్థుల చదువు, సౌకర్యాలు, వసతులు గురుంచి మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ షమీమ్ ని, బీసీ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్, శ్రావణి ని అడిగి తెలుసుకున్నారు తధానంతరం ఆకస్మిక తనిఖీ లో భాగంగా ముదిగొండ గురుకుల కళాశాలకు విచ్చేసిన తెలంగాణా గురుకులాల జాయింట్ సెక్రటరీ కె. శారద ని కలిసి గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకోని వెళ్ళటం జరిగింది.. ముఖ్యముగా పిల్లలకు యూనిఫామ్, షూ గురుంచి, పిల్లలను భోజన వసతి గురించి నాసిరక మైన కూరగాయలు, చికెన్, మటన్, ఆహారం కలుషితం, రాత్రి వెళ్లాలో టీచర్స్ నైట్ స్టడీ లో ఉండకపోటం, పిల్లను మానసిక ఒత్తిడికి గురించేయటం, పాఠశాలలో కోతులు, కుక్కల బెడద, టీచర్స్ మధ్య ఐక్యత లేకపోవటం,పిల్లలు ర్యాగింగ్ కు తెరతీయటం, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపకపోవటం,కొన్ని పాఠశాల కళాశాలలో పిల్లల పట్ల, పేరెంట్స్ పట్ల కుల వివక్షత చూపటం, పాఠశాల ఆవరణంలో లో ఎటు వంటి అనుమతులు లేకుండా చెట్లు నరికించటం పలు అంశాలను జాయింట్ సెక్రటరీ దృష్టికి తీసుకోని వెళ్లి, వాటిని పరిష్కారించ వలసింది కోరడమైనది.. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ సెక్రటరీ దర్శి కిరణ్, మండల అధ్యక్షులు కనకపూడి రాము, ఇంగ్లిష్ లెక్చరర్ బొబ్బిల్లపాటి క్రిస్టోపర్, మైనారిటీ కళాశాల ఎస్ఎంసి చైర్మన్ నందిగం మోహన్ రావు, కోట వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో విడుదల




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక టీజీ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం శనివారం జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే.రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని మార్గదర్శకాలు జారీ చేసింది. అలాగే ఎస్ స్టీ, ఎస్సీ, బీసీ, మహిళ రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయాలని పేర్కొంది. రిజర్వేషన్ కేటాయింపునకు సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, విద్య సర్వే (సీపీసీ 2024 జనాభా డేటా ) ఆధారంగా ఉండాలని, సర్పంచ్ లకు 2011 జనగణనతోపాటు సీపీసీ డేటా వినియోగించాలని తెలిపింది. మునుపటి ఎన్నికల్లో రిజర్వ్ చేసిన వార్డులు,గ్రామాలు అదే కేటగిరీకి మళ్లీ రిజర్వ్ చేయరాదని పేర్కొంది.

## వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నగరంలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు.పూలబొకే అందించి,శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కురవెళ్ల ప్రవీణ్,కార్యదర్శి సోమ నరసింహారావు తదితరులను మంత్రి అభినందించారు.రైతులు,వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా పాలకవర్గం చూడాలని మంత్రి సూచించారు.